
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
గురువారం /జూన్ 29 / 2023
https://vijayamdaily.com





## ■ భట్టి పాదయాత్ర ముగింపు సభలోనే పొంగిలేటి చేరిక

- తెలంగాణ గర్జన సభ వేదికపై భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించనున్న రాహుల్ గాంధీ
- లక్షల మందితో జులై 2న ఖమ్మంలో తెలంగాణ జనగర్జన
- ఖమ్మంలో ప్రవేశించే భట్టి యాత్రకు ఘన స్వాగతం పలకనున్న పొంగులేటి
- భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో సక్సెస్
- భట్టి పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన
- మీడియా సమావేశంలో వెల్లడించిన మాణిక్ రావు ఠాక్రే
- పాదయాత్ర ముగింపు బహిరంగ సభ పై భట్టిని కలిసి చర్చించిన మాణిక్రావు ఠాక్రే

# జులై 2న ఖమ్మంలో తెలంగాణ గర్జన సభ

వివరాలు 2లో

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే ప్రకటించారు. పాదయాత్ర ముగింపు సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను స్వయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘనంగా సన్మానం చేస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు. బుధవారం కోదాడ నియోజకవర్గం మామిల్లగూడెం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి సిఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ నిర్దేశించిన మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. భట్టి చేపట్టిన పాదయాత్ర ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని వివరించారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి

- ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి
- జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సెంటర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ. విష్ణు వారియర్





ఖమ్మం, జూన్ 28(విజయంన్యూస్): మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టుటను ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకొవాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, సరఫరా నియంత్రించేందుకు జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

వివరాలు 02లో..

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాల కల్పన చేస్తున్నాం

### ప్రభుత్వాసుపత్రిలో ఫాకో మిషన్‌ను ప్రారంభించిన మంత్రి



వివరాలు 03లో..

ఖమ్మం, జూన్ 28 (విజయం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫాకో మిషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి కాటరాక్ట్ ఆపరేషన్లు అధునాతన పద్దతిలో నిర్వహించేందుకు రూ.28 లక్షలతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఫాకో మిషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ద్రోహి కందాళ

- కష్టపడి గెలిపిస్తే కార్యకర్తలను నట్టేట ముంచేసి పైసల కోసం పార్టీ మారారు
- గెలిపించిన కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు
- మోసం చేసినోళ్లను పాలేరు నుంచి తరిమికొట్టాలి
- తెలంగాణ ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ పాలకులు
- కేసీఆర్ పదేళ్ల పరిపాలనను ఇక చాలు అంటున్న తెలంగాణ ప్రజలు
- నాయకన్ గూడెం కార్నర్ మీటింగ్‌లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వివరాలు 2లో..

# జులై 2న ఖమ్మంలో తెలంగాణ గర్జన సభ

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ భావజాలాన్ని అన్ని వర్గాల్లోకి పాదయాత్ర ద్వారా తీసుకువెళ్లడంలో భట్టి విక్రమార్క సఫలీకృతమయ్యారని వెల్లడించారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం గ్రామం నుంచి మొదలైన పాదయాత్ర 105 రోజుల్లో 36 నియోజక వర్గాలు, 600 గ్రామాలకు పైగా చుట్టేసి 1221 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నదని వివరించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర, ఏఐసిసి దిశా నిర్దేశం ప్రకారంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క భగభగ మండే ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్రను చేశారని తెలిపారు. ఈ యాత్రలు కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి కోదాడ వరకు కొనసాగిన పాదయాత్రలో ఏఐసీసీ, పిసీసీ నాయకత్వం పాల్గొన్నారని వెల్లడించారు. మరో మూడు రోజుల్లో పాదయాత్ర ముయ్యనున్న నేపథ్యంలో ఖమ్మంలో జూలై 02న నిర్వహించే తెలంగాణ జనగర్జన సభ ఏర్పాట్లు, పాదయాత్ర ముగింపు



నిర్వహణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ దగ్గరుండి కోఆర్డినేషన్ చేస్తారని చెప్పారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ఖమ్మంలోకి ప్రవేశించగానే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయన కార్యకర్తలు ఎదురొచ్చి ఘనంగా స్వాగతం పలుకుతారని చెప్పారు. తెలంగాణ ప్రజల బాగుకోసం యుపిఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని, తెలంగాణ ప్రజలు బాగుపడలేదని అన్నారు. ప్రజల సంపదను కేసీఆర్ లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రకు 600 వాహనాలతో వెళ్లడం వెనక దాగివున్న ఉద్దేశం ఏంటి అని కేసీఆర్ ను ప్రశ్నించారు. వేల కోట్ల రూపాయలు ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయడానికి కెసిఆర్ కు ఎవరు ఇస్తున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ ఖర్చు పెడుతున్న ప్రతి పైసా ప్రజలది కాదా అని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి లాభం చేకూర్చే విధంగా కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. లిక్కర్ స్కాంలో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి ఇప్పటికి జైల్లోనే ఉన్నారని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను సైతం విచారణ చేశారని, అదే స్కాంలో నిందితురాలుగా ఉన్న కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను ఇవ్వాల, రేపు అరెస్టు చేస్తామని హడావిడి చేసిన దర్యాప్తు సంస్థలు ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఇద్దరు ఒక కేసులో నిందితులైనప్పుడు కవితను ఎందుకు అరెస్టు చేయడంలేదో ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటికి ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలలో నిరుద్యోగ లకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్ను ప్రజలు నమ్మడం లేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వెల్లడించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాత కొత్త కలయిక తోటి కాంగ్రెస్లో సరికొత్త జోష్ కనిపిస్తుందని వివరించారు. కాంగ్రెస్కు రాష్ట్రవ్యాప్తంగా అనుకూల పవనాలు కనిపిస్తున్నాయని తెలిపారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, పీసీసీ ఐటీ సెల్ చైర్మన్ మదన్ మోహన్ రావు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న తదితరులు ఉన్నారు. మీడియా సమావేశానికి ముందు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో ఎఐసిసి జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 1221 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా భట్టిని వారు అభినందించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నిర్వహించి తెలంగాణ గర్జన సభ గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ భేటీలో జాయిన్ అయ్యారు.

# మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఎక్సైజ్ సూపరిండెంట్ నాగేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల సరఫరా మూలాలకు సంబంధించిన అన్ని అనుసంధానాలను గుర్తించి కట్టడి చేయడం వల్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలవుతుందని అన్నారు. ఇందుకు అధికారుల సమిష్టి కృషి, స్థానిక ప్రజల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మాదక ద్రవ్యాల రవాణాపై స్పష్టమైన సమాచారం అందుతుందన్నారు. దీని ఆధారంగా సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించడానికి వీలవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం పెరిగితే ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతోందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యాలయాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు పడిన వారిని రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొని రావాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ, సరదా కోసం సిగరెట్ తో మొదలవుతున్న యువత వ్యసనాలు, మద్యం, ఆ తరువాత మాదక ద్రవ్యాల వరకు వెళు తుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయకుంటే భవిష్యత్తులో సమాజంపై తీవ్ర దుష్ప్రబావం చూపుతుందని అన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా, చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి వ్యాపారాన్ని చాపకింద నీరులా విస్తరింపజేయ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై వారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతున్నారని, తరచూ ఉద్రేకానికి లోనవుతూ, నేరాలకు పాల్పడుతు న్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ప్రధాన ఆసుపత్రి సూపరంటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, జడ్.పి. సి.ఇ.ఓ. వి.వి. అప్పారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, డి.డి.సోషల్ వెల్ఫేర్ అధికారి కె.సత్యనారాయణ, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్రోహి కందాళ



**(కూసుమంచి-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ ద్రోహి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అని, కార్యకర్తలందరు కష్టపడి ఓ మంత్రిపై గెలిపిస్తే కార్యకర్తల మనోభావాలను నట్టేట ముంచేసి పైసల కోసం పార్టీ మారాడని, అలాంటి వారి గురించి మాట్లాడాలంటే సిగ్గుగా ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రజలను, కార్య కర్తలను మోసం చేసిన ఎమ్మెల్యేను పాలేరు నుం చి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.సీఎల్పీ నేత చేపట్టిన పాదయాత్ర బుధవారం ఖమ్మం జిల్లాకు చేరుకోగా నాయకన్ గూడెం గ్రామంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి ఆ పార్టీకి ద్రోహం చేసి వేలమంది ఓట్లను వేల కోట్ల కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన ద్రోహి ఎమ్మెల్యే కందాళ అని ఆరోపిం చారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజల కోసం పనిచేయాలి తప్పా... ప్రభుత్వంతో బేరసారాలు పెట్టుకొని బ్రతకడం కాదని దుయ్యబట్టారు. పాలేరు నియోజకవర్గం లో పేదల భూములు ఎట్ల కబ్జా చేస్తున్నారని, కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో బయటకు తీసి తప్పు చేసినోళ్లను చెమడాలు తీస్తామని ఆరోపించారు. ధరణి పేరిట భూ అక్రమాలకు పాల్పడితే ఎట్లా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్ కాలువలపై ఉన్న మట్టిని ఎట్లా అమ్ముతారని, పాలేరు ఎమ్మెల్యేని చూస్తుంటే ముక్కు మీద వేలేసుకొని జనాలు సిగ్గుపడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా చాలా కాలం పనిచేశారని, నియోజకవర్గం వదిలి సత్తుపల్లి వెళ్లిపోయి 20 ఏళ్లు అవుతున్న నేటికి ఆయనకు పాలేరులో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అది కదా ప్రజాపరిపాలన అంటే అని కొనియాడారు. కాంగ్రెస్ నుంచి కత్తుల శాంతయ్య, పొట్టపెంజర హుస్సేనయ్య, రాంరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యేలుగా పనిచేశారని, వెంకన్న మంత్రిగా కూడా పనిచేశారని, కానీ ఎక్కడ కూడా నమ్ముకున్నవాళ్లను ముంచిపోలేదన్నారు. వారి పాలనలో చిన్న మచ్చలేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని పాలేరు నియోజకవర్గంలో ఆదరిస్తున్నారని అన్నారు. ఆనాడు ప్రజల కోసం నాయకులు పనిచేయడం వల్లనే పాలేరు కాంగ్రెస్ కంచుకోటగా ఉందన్నారు. నేటి ఎమ్మెల్యేలు పైసల కోసం, పనుల కోసం పార్టీలు మారడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత రాదా..? ప్రజలు విశ్వసిస్తారా..? అని పశ్నించారు. పాలేరు నుంచి సంబాని చంద్రశేఖర్, రాంరెడ్డి వెంకటరెడ్డి కత్తుల శాంతయ్య తదితరులు ప్రజల సొమ్మును పోగేసుకోకుండా ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. ఉండటానికి సైతం ఇల్లులేనటువంటి వారు పరిపాలన చేసిన ఎన్ని రోజులు అవినీతి మచ్చ లేకుండా ప్రజానాయకుడిగా పేరు తెచ్చుకు న్నారు. 2023- 24 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఏకం చేద్దాం ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా అప్పులు చేసి రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టిన బిఆర్ఎస్ ను దింపి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అధికారం తలకెక్కి పొగరిక్కీ అడ్డగోలుగా కేసులు పెడుతూ ప్రశ్నించే గొంతుకులను ఇబ్బంది పెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపడానికి చేస్తున్న మార్చ్.. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అని అన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం..

- పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే చర్యలు
- ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూలు
- పాఠశాలలోనే యూనిఫామ్లు, పుస్తకాల విక్రయం
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్

**మణుగూరు జూన్ 28 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతున్నది. విద్యను వ్యాపార ధోరణితో యజమాన్యాలు వ్యవహరిస్తుండటంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతున్నది. ఎంతో కష్టపడి సంపాదిం చినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులను వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పాఠశాలల్లో ఫీజులకు తోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్బుక్లలు, బస్సు ఫీజులంటూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. విద్యా సంవ త్సరం ప్రారంభమవుతుంటే చాలు తల్లిదండ్రు లు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కొంత మంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవు తున్నారు. మణుగూరు, భద్రాచలం, అశ్వాపురం, సారపాక, పాల్వంచ, కొత్తగూడెం, మండలంలో ఇంకా ప్రైవేట్ పాఠశాలలుండగా, మన ఊరు-మన బడి కార్యక్రమం చేపట్టాక కూడా ప్రభుత్వ పాఠశాలలో మాత్రం విద్యార్థుల సంఖ్యను ప్రభుత్వం పెంచలేకపోయింది.



## ఫీజులతో పాటు పుస్తకాల రేట్ల పెంపు..

గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి. దీనికి తోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 20 శాతం పెరడగం తల్లి దండ్రులకు ఆదనపు భారంగా మారింది. మణుగూరు, భద్రాచలం, అశ్వాపురం, సారపాక ,దుమ్మగూడెం, చర్ల ,పాల్వంచ కొత్తగూడెం కార్పొరేట్ పాఠ్ శాలలో అడ్మిషన్ కోసమే వసూలు చేయడంతో తల్లి దండ్రులు లబోదిబోమంటున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలి. పాఠ్యపుస్తకాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఎంఈఓ వీరస్వామి తెలిపారు. జి.వో.నెం. (1) ప్రకారం ప్రభుత్వ పాఠశాల పుస్తకాలనే ప్రైవేట్ పాఠశాలల్లో వినియోగించాలని ఆయన సూచించారు.

అడ్మిషన్ ఫీజు వసూలు చేయడానికి ఎలాంటి అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు ఎవరైనా వసూలు చేస్తే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడుతామన్నారు. కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని, ఫీజులకు కూడా తల్లిదండ్రులతో కలిసి కమిటీ చేయాలని ఆయన సూచించారు. అధిక ఫీజులు ఎవరూ వసూలు చేసిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు..

**– మండల విద్యాధికారి వీరస్వామి....**

## అధిక ఫీజులతో ప్రైవేట్ పాఠశాలల దోపిడీ.

అరికట్టడంలో విఫలమవుతున్నారు. ప్రతి ఏడాది ప్రైవేట్ విద్యాసంస్థలు యధేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. భద్రాది జిల్లాలోని పట్టణంలోని కార్పొరేట్ పాఠశాలలో వసతులు లేకున్నా భవనాలను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నారు. ఒకటి రెండు ర్యాంకులు వస్తేనే జిల్లా వ్యాప్తంగా వేసూలు చేస్తున్నారు. పలుమార్లు మార్మోగేలా ప్రచారం చేయడం గమనార్హం. ఫెయిల్ అయిన వారి గురించి మాత్రం ఎక్కడా ప్రస్తావించడంలేదు. అసలు ఆ పాఠశాలల్లో ఎంత మంది చదువుతున్నారో తెలియని పరిస్థితి. చదువు చెప్పే అధ్యాపకులకు అర్హత ఉందోలేదో కూడా ఎవరికి తెలియదు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు ఎంఈవో, డీఈవోలకు కూడా ఫిర్యా దు చేసాం. అంతే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, షూలు, టై ,బెల్ట్ అమ్ము తూ విద్యను వ్యాపా రంగా మారుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలి. లేని యెడల ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యం లో ఆందోళనలు చేపడుతామంటూ ఆయన హెచ్చరించారు...

## వసతుల పేరిట దోపిడీ

ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా పాఠశాలలు పుట్టుకువచ్చాయి. అర్హత లేని వారు విద్యాసంస్థలను నడుపుతూ నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యదేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితుల్లో ఫీజులు చెల్లిస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకి పాల్పడుతున్నాయి. మణుగూరు భద్రాచలం కొత్తగూడెం పాల్వంచ చర్ల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్.కే.జి. యూ.కే.జి. నర్సరీ తరగతుల ఫీజులే వేలకు వేలు వరకు ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు నోట్ పుస్తకాలు, డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు.

**ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్..**

## బుక్ స్టాల్కు తీవ్ర నష్టం

ప్రైవేట్ పాఠశాలలోనే పుస్తకాలను విక్రయించడంతో బుక్ స్టాల్ కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. విద్యార్థులందరూ అక్కడే కొనాలనే నిబం ధనను ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టడంతో బుక్ స్టాల్ ల్లో గిరాకీ లేక యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేము లైసెన్స్ లు తీసుకొని వ్యాపారం చేస్తే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపారం చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నమంటూ బుక్ స్టాల్ యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు సత్వరమే అనుమతులు లేకుండా పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలల పై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు ప్లేట్-గ్లాస్ పంపిణీ చేసిన విజయమ్మ

## 23 పాఠశాలలోని 549 మంది విద్యార్థులకు అందజేసిన ఎమ్మెల్యే సతిమణి



**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి ఉచితంగా ప్లేట్లు, గ్లాసులను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతిమణి విజయమ్మ పంపిణి చేశారు. బుధవారం కూసుమంచి మండలలోని 23 పాఠశాల్లో 549 మంది విద్యార్థిని,విద్యార్థులకు కందాళ ఫౌండేషన్ ద్వారా ప్లేట్-గ్లాస్ స్వయంగా అందజేశారు. కూసుమంచి మండలం మునిగేపల్లి, ఆగ్రహారం, నేలపట్ల, లోక్యా తండా, కోక్యా తండా గ్రామాల్లోని 23 ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడ కేంద్రలను సందర్శించి,549 విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ స్వయంగా ప్రతి ఒక్క విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మనఊరు-మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతులను కల్పించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. కందాళ ఉపేందర్ రెడ్డి అనేక పాఠశాలలకు ఎంతో సహాయం చేశారని, విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు కూడా చేయూతనందించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యనందించాలని, మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి, సర్పంచ్ పద్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటితో కలిసి నడిచేందుకు మేము సిద్ధం

**- కాంగ్రెస్లో శీనన్న చేరికను స్వాగతించిన పలువురు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు**

**- క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాభినందనలు తెలిపి మద్దతు ప్రకటన**

**(ఖమ్మం-విజయం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఖమ్మం నగరానికి చెందిన పలువురు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయం కలిశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరికను స్వాగతిస్తున్నామని పేర్కొంటూ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో పొంగులేటి శీనన్నతో కలిసి తమంతా పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. పొంగులేటిని కలిసిన వారిలో కల్వకుంట్ల గోపాలరావు, కె.వి. చారి, తుములూరి లక్ష్మినరసింహారావు, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, పాయల నాగేశ్వరరావు, కైలాస వేణుగోపాలరావు, డి.వి.ఎల్, సోమిశెట్టి వెంకటేశ్వరరావు, చిగురు ప్రభాకర్ రావు, పెనుగొండ శ్రీనివాసరావు. కొప్పెర ఉపేందర్, సాదె శంకర్, కేతినేని వేణు, నల్లమోతు లక్ష్మయ్య, పల్లెల లింగయ్య, బుర్రి చంద్రయ్య, తదితరులు ఉన్నారు.



## పోడు భూములకు పట్టాలు ఇప్పించండి

### అధికారులకు ఎస్సీల మొర

**ఏన్కూరు జూన్ 28 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం నాచారం పంచాయతీ పరిధిలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన ఎస్సీ (మాదిగలు) తాము సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని అధికారులకు వేడుకున్నారు. గత 20 సంవత్సరాల నుంచి పోడు భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి గానీ, ఎలాంటి పథకాలు అందలేదని అన్నారు. కనీసం పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు. అయితే వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన వారు అధికారులు తీసుకోకపోవడంతో నిరాశతో వెనుతిరిగివెళ్లిపోయారు.



## మొఖం చాటేస్తున్న మబ్బులు

**ఏన్కూరు జూన్ 28 (విజయం న్యూస్)**

వరుణుడు కరుణించటం లేదు. మబ్బులు మొఖం చాటేస్తున్నాయి. ఫలితంగా నాటిన పత్తి విత్తనాలు ఎండిపోయే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఆదిలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. రైతులందరూ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.మబ్బులు కమ్ముకున్నప్పటికీ, వర్షం మాత్రం రాకపోవడంతో రైతులు నిరాశ ని స్పృహలకు గురవుతున్నారు. చిరుజల్లులకే పరిమితమవుతున్నాయి. మండల వ్యాప్తంగా రైతులు పత్తి విత్తనాలు నాటారు. ప్రస్తుతం వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు



## చిన్నారి సృజనను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ జూన్ 28 (విజయం న్యూస్)**

మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో గోవిందు శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతుల కుమార్తె చిరంజీవి సృజనకు పట్టు వస్త్రాలంకరణ మరియు చిరంజీవి కార్తీక్‌కు పంచకట్టు వేడుక బుధవారం ఉదయం స్థానిక మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీలు గోవిందు శ్రీనివాసరావు, పద్మావతి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు చిన్నారులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలి

**- బొర్రా రాజశేఖర్**

**ఏన్కూరు. జూన్ 28 (విజయం న్యూస్)**



ఖమ్మంలో జూలై 2న నిర్వహించే తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని మార్కు ఫ్ డ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పొంగులేటి వర్గం వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ విజయభాయి కోరారు. బుధవారం ఏన్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మంలో జులై 2న ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలో నిర్వహించే సభ నబుతో న భవిష్యత్ అన్న రీతిలో 3 లక్షలకు పైగానే పెద్ద ఎత్తున జన సమీకరణ ఉంటుం దన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను రాష్ట్ర పీసీసీ నాయకత్వం కలిసి కాంగ్రెస్‌లోకి రమ్మని ఆహ్వానించారని,26న ఢిల్లీలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కలవడం జరిగిందన్నారు. ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రజా గర్జన సభకు అధికార ప్రభుత్వం అవరోధాలు సృష్టిస్తుందని, ఎన్ని అవరోధాలు, ఆటంకాలు కలిగించిన సభ పూర్తిస్థాయి విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభ ద్వారానే ఎన్నికల సమర శంఖారావం పూరించడం జరుగుతుందన్నారు. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, మల్లుబట్టి విక్రమార్క తో పాటు అనేక మంది నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, గిద్ద గిరి సత్యనారాయణ, లచ్చి రామ్ నాయక్, మాలోతు నరసింహారావు, ఆది భాస్కరరావు కుసిన్ని రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

## మండల పార్టీ అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి

**తల్లాడ జూన్ 28 (విజయం న్యూస్)**



బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుర్నవల్లి, కలకోడెమ, బస్వాపురం గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్య పరచాలన్నారు, ప్రభుత్వం నుండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో అభివృద్ధి సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకున్న ప్ర తి ఒక్కరికి పార్టీలకు అతీతంగా మంజూరు చేశారని తెలిపారు, పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జోన్ చైర్మన్ దిరి శాల దాసురావు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి,అ యిలూరి శివారెడ్డి, అన్నం కోటారెడ్డి, సేలం రామకృష్ణారెడ్డి ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాల కల్పన చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి..)

అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య, ఆరోగ్య మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, రూ. 3.46 కోట్లతో రాష్ట్రంలోని 10 జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో ఫాకో మిషన్లు ఏర్పాటు చేసినట్లు, ఇప్పటివరకు కేవలం హైదరాబాద్ లోనే ఉన్న వాటిని జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫాకో మిషన్ల ద్వారా కంటి ఆపరేషన్లు చాలా సులువు అవుతాయని, ఇన్ఫెక్షన్, కుట్లు, ఐ ప్యాడ్ లు ఉండవని, ఆధునికంగా, వేగవంతంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయొచ్చని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో గుర్తించిన క్యాటరాక్ట్ సర్జరీలు వేగంగా పూర్తికి ఈ మిషన్లు ఉపయోగపడతాయన్నారు. ఫాకో తో సర్జరీ తర్వాత కళ్ళజోడు అవసరం ఉండదని, ముందు ఇంజెక్షన్ అవసరం లేదని, దూరపు చూపు కళ్ళద్దాలు అసలే అవసరం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీ తో శుక్లాల ఆపరేషన్ సౌకర్యం పేద ప్రజలకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక యంత్రాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అయ్యాయని ఆయన అన్నారు. ఈ యంత్రం ద్వారా ఆపరేషన్లు చేయించుకున్నవారు త్వరగా కోలుకుంటారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు పనులు పూర్తయినట్లు, ఫర్నీచర్, కావాల్సిన యంత్రాల కొరకు వేచియున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

**అల్లా అందర్నీ చల్లగా చూడాలి**

**మతం ఏదైనా మానవత్వం గొప్పది**

**ముస్లింలకు ఎంపీ నామ నాగేశ్వరరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు**



**ఖమ్మం,జూన్ 28(విజయంన్యూస్)**

త్యాగానికి ప్రతీకైన పవిత్రమైన బక్రీద్ పండుగను ముస్లిం సమాజం అత్యంత భక్తి శ్రద్ధలు, సంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం తర్వాత వచ్చే అతి ముఖ్యమైన ఈ త్యాగాల పండుగ ముస్లింల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. అల్లా అందర్నీ చల్లగా చూడాలని, అందరూ అభివృద్ధిలోకి రావాలని నామ కోరుకున్నారు. మతం ఏదైనా మానవత్వం ఎంతో గొప్పదని చాటి చెప్పేదే బక్రీద్ పండుగ అని నామ పేర్కొన్నారు. దేవుడి చల్లని చూపులు అందరిపైనా ఉండాలని అన్నారు. త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలోని ప్రధాన పరమార్థం అన్నారు. బక్రీద్ అంటేనే త్యాగానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. బక్రీద్ పండుగ దాన గుణాన్ని వెల్లడిస్తుందన్నారు. దానం ఎంతో ఉత్తమమైనదని చెబుతుందన్నారు. నిరుపేదలకు ఎంతో కొంత దానం చేసి, వారిని సంతృప్తిపర్చాలన్నదే పండుగ స్పష్టం చేస్తుందన్నారు. జీవితం చిన్నదని, దాన్ని ప్రేమ, త్యాగాలతో నింపుకోవా లన్నారు. తమ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. మంచికోసం, మానవ సంక్షేమం కోసం ధర్మం కోసం, ధర్మ సంస్థాపన కోసం ఎంతో కొంత త్యాగం చేయ్యాలన్న సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందన్నారు. పరోపకారమే పండుగ సందేశమన్నారు. సాటి ప్రజల పట్ల ప్రేమ, త్యాగం, సహనం, పరోపకారం లాంటి సుగుణాలను అలవరచు కోవాలని పండుగ సూచిస్తుందన్నారు. దైవం మనందరిలో త్యాగభావం, పరోపకార గుణాలను పెంపొందించాలని ప్రార్థిద్దామని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### పీవీకి ఎంపీ నామ ఘన నివాళి

భావి తరాలకు స్ఫూర్తి ప్రదాత మన పీవీ నరసింహా రావు అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాలర్పించి, పుష్పాంజలి ఘటించారు..బుధవారం పీవీ జయంతిని పురస్కరించుకొని పత్రికా ప్రకటన విడుదల చేశారు.పీవీ ఘనత దేశ చరిత్రలోనే అద్వితీయ యమని, పీవీ తెలంగాణాకే గర్వ కారణమని తెలిపారు. సంస్కరణలకు ఆద్యుడు పీవీ అన్నారు. ఆయన చైతన్య మూర్తి అని కొనియాడారు. అపార జ్ఞానిగా , మానవతా మూర్తిగా నవ భారత నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.సమైక్య రాష్ట్ర సీఎం గా పెద్ద ఎత్తున భూసంస్కరణలు అమలు చేసి పేదల పక్షాన పోరాడిన నాయకుడని పేర్కొన్నారు. భావి భారతానికి వినూత్న రీతిలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయించిన బహు బాషా కోవిధులని అన్నారు. దేశ చరిత్రలోనే గొప్ప మేధావి, పరిపాలనాదక్షుడు అన్నారు.క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ ను గాడిలో పెట్టిన గొప్ప పరిపాల కుడు ,రాజకీయ దురందరుడు పీవీ అని అన్నారు. అంతర్జా తీయ సమాజంలో భారత్ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింప జేసిన సమర్థ పాలకుడని నామ నాగేశ్వరరావు అన్నారు. తనకున్న మేధా సంపత్తితో భారత్ ను అగ్ర దేశాల సరసన నిలిపిన గొప్ప దార్శనికుడు పీవీ అని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గా, కేంద్ర మంత్రి గా, ప్రధానిగా తన అపూర్వ మేధాశక్తి, రాజనీతితో దేశాన్ని ముందుకు నడిపించారని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు.



## లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం జూన్ 28(విజయం న్యూస్):**

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (24) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఇరిగేషన్ సి.ఇ. శంకర్ నాయక్, అర్ డి ఓ రవీంద్రనాథ్, జడ్.పి. సి.ఇ.ఓ. వి.వి. అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎ.డి. శ్రీనివాసులు, ఎస్.ఇ.అర్ అండ్ బి. లక్ష్మన్, పి.అర్ ఇ ఇ కె.వి కె శ్రీనివాస్ సత్తుపల్లి, వైరా, మునిసిపల్ కమీషనర్లు సుజాత, వెంకటేశ్వర్లు, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, కొణిజర్ల, రఘునాథపాలెం, తహశీల్దార్లు శైలజ,సుమ, సైదులు, నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు, ఇంగనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 100 సీట్లతో తరగతులు ప్రారంభం

**పాత కలెక్టరేట్ భవనంను పరిశీలించిన మంత్రి**



**ఖమ్మం, జూన్ 28(విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పాత కలెక్టరేట్ భవనంలో ఈ సంవత్సర ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ కలసి మంత్రి కొనసాగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ కళాశాల పనులు చురుగ్గా సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులన్నీ పూర్తి చేసి తరగతులు నిర్వహిస్తామన్నారు. తరగతి భవనాలు, అందులో సౌకర్యాలు, ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, విద్యుత్, వివిధ విభాగాల ల్యాబ్ లు, తరగతి గదులు, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, పార్కింగ్, గ్రీనరీ, ఇతర మౌళిక సదుపాయాలను కలియ తిరిగి పరిశీలించారు. పాత కలెక్టరేట్ భవనం 5 ఎకరాలు, రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం 3 ఎకరాలు, మొత్తం 8 ఎకరాల సువిశాల ప్రాంగణంలో వైద్య కళాశాల నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా మెడికల్ కళాశాల, విద్యార్థులు, అధ్యాపకుల వసతి గృహాలు ఉండాల్సి ఉందని, అందుకోసం ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న పాత కలెక్టరేట్ భవనం లో రూ. 9 కోట్లతో ఆధునీకరించి అక్కడ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.166 కోట్లను మంజూరు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో వందసీట్లతో వైద్య కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే అనుమతిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ ఆదేశాలు జారీచేసిందని, దీంతో ఖమ్మం జిల్లా ఆసుపత్రి వైద్య కళాశాలగా సేవలు అందించబోతోందన్నారు. ఇప్పటికే ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట, ఏపీలోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారని, దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుందన్నారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతుల నిర్వహణకు సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పీవీ.నర్సింహారావుకు ఘనంగా నివాళ్లు

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన మంత్రి**

**ఖమ్మం, జూన్ 28(విజయం న్యూస్):**

దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్న సందర్భాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం పి.వి. నరసింహారావు 102 వ జయంతి సందర్భంగా స్థానిక లకారం సర్కిల్ నందు గల పి.వి. నరసింహారావు విగ్రహానికి మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, తెలంగాణ ప్రభుత్వం వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ తగినరీతిలో గౌరవిస్తుందన్నారు. పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎల్పీ నేతకు ప్రజల అభిమాన వర్షం

- బ్రహ్మరథం పట్టిన జనం
- భారీగా తరలివచ్చిన ప్రజానీకం.. అడుగడుగున నిరాజనాలు
- సరిహద్దులో గజమాలలతో సత్కారం..
- జిల్లా సరిహద్దులో స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షుడు, జిల్లా నేతలు
- దాదాపు మూడు నెలల తరువాత జిల్లాలోకి అడుగుపెట్టిన సీఎల్పీ నేతను చూసేందుక రహదారికి ఇరువైపులా నిలబడ్డ ప్రజలు
- అందరికీ అభివాదం చేస్తూ.. పేరుపేరునా పలకరిస్తూ ముందుకు సాగిన పాదయాత్రికుడు
- మహాపాదయాత్ర చేస్తూ వస్తున్న భట్టి విక్రమార్క వెంట నడిచేందుకు పోటీపడుతున్న ఖమ్మం జిల్లా ప్రజలు



(కూసుమంచి-విజయంన్యూస్)

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కపై ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల అభిమాన వర్షం కురిపించారు. అదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి ప్రారంభమైన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారం ఖమ్మం జిల్లాకు చేరింది. సుమారు 104 రోజుల తరువాత 1250 కిలోమీటర్ల దూరం పాటు నడిచిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 105వ రోజు ఖమ్మం జిల్లాకు చేరింది. దీంతో ఖమ్మం జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామం వద్ద జిల్లా, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చరణ్ రెడ్డి, నగర కమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్ ఘనంగా స్వాగతం పలికారు. రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గజమాలతో సత్కారం చేశారు. ఖమ్మం జిల్లాలోని నాయకన్ గూడెంలో జన నాయకుడు భట్టి విక్రమార్కపై అంతులేని అభిమానాన్ని చూపిన ప్రజలు, దాదాపు మూడు నెలల తరువాత జిల్లాలోకి అడుగుపెట్టిన సీఎల్పీ నేతను చూసేందుకు ప్రజలు రహదారికి ఇరువైపులా నిలబడ్డ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరికీ అభివాదం చేస్తూ.. పేరుపేరునా పలకరిస్తూ ముందుకు సాగిన పాదయాత్రికుడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వెంట నడిచేందుకు





ఖమ్మం జిల్లా ప్రజలు పోటీ పడ్డారు. అడుగడున పూలవర్షం కురిపించారు. మహిళలు అడుగడుగున హరతులిచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టెగురవయ్య, కళ్లేం వెంకట్ రెడ్డి, ఓబీసీ నాయకుడు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ నాయకుడు మొక్కా శేఖర్ గౌడ్, ఓయూ జేఏసీ నాయకులు గంగదేవుల లోకేష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బాలాజీ నాయక్, పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాందాసునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్, వినోద, బాణోత్ దివ్య, ఏలూరి రజని, గుడుపూడి ఝాన్సీ, నాగండ్ల దీపక్ చౌదరి, బెల్లం శీను, ప్రవీణ్ నాయక్, రాందాస్ నాయక్, సున్నం నాగమణి, దేవి ప్రసన్న, కోటేశ్వర రావు, మోత్కూరి ధర్మారావు, నల్లపు దుర్గాప్రసాద్వ, వడ్డే నారాయణ రావు, నూతి సత్యనారాయణ, నాయుడు సత్యం, బుల్లెట్ బాబు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రవి, ఎండీ.హాఫీజుద్దీన్,యడవల్లి రాంరెడ్డి, దాసరి వెంకన్న, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, గొల్లపూడి వీరన్న, బీష్మాచారి, బచ్చలకూర నాగరాజు, అంజని, బెల్లి శ్రీశైలం, బొంగానాయక్, బుస్సా మాదవ్ రెడ్డి, లచ్చునాయక్, మంచా, బాసునాయక్, హరినాథ్ నాయక్, అశ్వారావు పేట, మణుగూరు, పినపాక, భద్రాచలం, కొత్తగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనగర్జనకు ఖమ్మం నగరం నుంచి 50వేల మంది తరలింపు లక్ష్యం

- ప్రతి శీనన్న అభిమాని, కాంగ్రెస్ కార్యకర్త హాజరయ్యేలా కృషి చేయాలి
- డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య
- ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం నగర సన్నాహక సమావేశం



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ జన గర్జనకు ఖమ్మం నగరం నుంచి 50వేల మంది ప్రజల తరలింపు లక్ష్యమని ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఖమ్మం నగర నాయకులకు సూచించారు. నగరంలోని ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం జరిగిన ఖమ్మం నగర సన్నాహక సమావేశంలో తుళ్లూరి మాట్లాడుతూ పొంగులేటి శీనన్నతో పాటు మనం కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభకు రాహుల్ గాంధీతో పాటు అనేక మంది జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు హాజరుకానున్నారన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ జనగర్జన పేరుతో నిర్వహిస్తున్న ఈ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వేలాది మంది శీనన్న అభిమానులు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ల నుంచి కూడా ప్రతి ఒక్క శీనన్న అభిమాని, కాంగ్రెస్ కార్యకర్త హాజరయ్యేలా నాయకులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మద్దినేని బేబి స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, దొడ్డా నగేష్, మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, మియాభాయ్, స్వరూప రాణి, రమాదేవి తదితరులు ఉన్నారు.

## బహు భాషా కోవిదుడు పివి

**ఆర్థిక రంగానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పీవీ జయంతి వేడుకలు**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

దివంగత నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు బహు భాషా కోవిదుడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ కొనియాడారు. పీవీ నరసింహారావు జయంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మమైన సంస్కరణలకు బీజం వేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనతను సొంతం చేసుకున్నారని అన్నారు. శాసన సభ్యులుగా రాజకీయ జీవితం ఆరంభించి రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా, కేంద్ర రాజకీయలల్లో కుద్ద కూడా ప్రవేశించి ప్రధాని పదవీ చేపట్టారని తెలిపారు. పీవీ ప్రధానిగా ఉన్న కాలంలో భారత రాజకీయ, ఆర్థిక సామాజిక వ్యవస్థలో ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయని అన్నారు. నేటి తరానికి ఆయన జీవితం ఎంతో స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... దివాలా



తీసే స్థాయికి చేరుకున్న ఆర్థిక వ్యవస్థకు పునర్జీవం కల్పించేందుకు సంస్కరణలకు బీజం వేశాడు అని అన్నారు. తన ఆర్థిక మంత్రి మన్మోహన్‌కు స్వేచ్ఛను ఇచ్చి సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అంతే కాకుండా పంజాబ్ తీవ్ర వాదాన్ని విజయవంతంగా అణచివేసిన ఘనత కూడా పీవీ కే దక్కుతుందని అన్నారు. పీవీ ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరబద్రం, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్ దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతీచంద్రం ,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న,నగర ఓబీసీ,సేవాదళ్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, గౌస్, మద్ది వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, రామూర్తి నాయక్, గడ్డం వెంకటయ్య, నూకారపు వెంకటేశ్వర్లు, తవిడబోయిన రవీందర్, పిట్టల రాము, యాసబోయిన శ్రీశైలం, ముజాహిద్దీన్, బండి నాగేశ్వరావు, జహీర్ భాయ్, వనం మణికంఠ, చింతల ఉపేందర్, అక్కినేని పూర్ణచందర్ రావు, ఇబ్రహీం, సురేష్, సూరయ్య, గాదర్ బాబా తదితర నాయకులు పాల్గొన్నారు.